ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి
16+4
శనివారం 4 ఆగస్టు 2018

# నూతన ఆవిష్కరణలే.. ఇంక్యుబేషన్ సెంటర్ లక్ష్యం

**» జేఎన్టీయూకే ఇంక్యుబేషన్ కేంద్ర డైరెక్టర్ ప్రొఫెసర్ జేవీఆర్ మూర్తి**



**జేఎన్టీయూకే:** విద్యార్థుల ఆలోచనలను తీసుకుని వాటిని విశ్లేషించి సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయడమే ఇంక్యుబేషన్ కేంద్ర లక్ష్యమని జేఎన్టీయూకే డైరెక్టర్ ప్రొఫెసర్ జేవీఆర్ మూర్తి తెలిపారు. ఈ కేంద్ర నిర్వహణకు సంబంధించి వివరాలను ఆయన మాటల్లో తెలిపారు.

● విద్యార్థులు రకరకాల ఆలోచనలతో వస్తారు. వారికి మానవ వనరులపై శిక్షణ ఇవ్వాలంటే వివిధ రంగాల నుంచి ప్రత్యేక శిక్షకులను తీసుకురావడం చాలా కష్టం. ఆ శిక్షణను ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా అందజేస్తాం.

● వివిధ పరిశ్రమలకు సంబంధించిన పారిశ్రామిక రంగాల్లోని నిపుణులు, ఆర్థిక, మేధోసంపత్తి హక్కుల గురించి నిపుణుల అవసరం ఎక్కువగా ఉంటుంది. పరిశ్రమలతో అనుబంధం పెట్టుకుని వారిని రప్పించి వారి సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో కావాల్సిన నైపుణ్యాలను ప్రత్యక్షంగా గానీ, ఆన్‌లైన్ ద్వారా గానీ కంపెనీ శిక్షణను అందజేయడంతోపాటు నూతన ఆవిష్కరణలకు కృషి చేస్తున్న విద్యార్థులకు స్టైఫండ్ కూడా ఇస్తారు.

● దీనికి సంబంధించి ట్రూజియో, విప్రో, టూపుల్, టెట్రా సాఫ్ట్ కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ట్రూజియో ద్వారా ముగ్గురు విద్యార్థులు శిక్షణ పొంది మా డ్యూల్స్ ద్వారా వర్సిటీలోని ఎగ్జామినేషన్ గ్రీవెన్సెస్ మాడ్యూల్‌ను తయారు చేశారు. అకౌంట్స్ ఆటోమేషన్ మాడ్యూల్‌ను తయారు చేస్తున్నారు. ఇది 90శాతం పూర్తయ్యింది. ఈ నెలాఖరు నాటికి ఇది కూడా పూర్తవుతుంది.

● ప్రస్తుత జేఎన్టీయూకే ఇన్‌చార్జ్ వీసీ ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు, వర్సిటీలోని ఇంక్యుబేషన్ సెంటర్‌ను అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారాన్ని అందిస్తున్నారు. దీన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం.

